## ఎల్బీ నగర్ లో పండుగ సాయన్న విగ్రహావిష్కరణ భూమి పూజ



దశ, ఎల్బీ నగర్ : తెలంగాణ ముదిరాజ్ జాక్ ఎల్బీ నగర్ , మహేశ్వరం నియోజకవర్గాల ఆధ్వర్యంలో పండుగ సాయి అన్న విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో సలహాదారులు టీఎంజేఏసీ చైర్మన్ పోల్కం లక్ష్మీనారాయణ ముదిరాజ్, టీఎంజేఏసీ కన్వీనర్ డా. గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్ మార్గదర్శకత్వంలో ప్రజా వీరుడు తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయి అన్న ముదిరాజ్ విగ్రహం భూమి పూజ , అధికారిక ఫోటో ప్రతిష్ఠాపన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముదిరాజ్ సీనియర్ నాయకులు, యువ నాయకులు , ముదిరాజ్ బంధు మిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ భూమి పూజకు జనరల్ సెక్రటరీ పోల్కం ప్రశాంత్ ముదిరాజ్ మద్దతు అందించగా, ఉప్పలవేణి రేణుక ముదిరాజ్ , కన్నా ముదిరాజ్ ,గొడుగు శ్రీరాములు ముదిరాజ్ , వలిశెట్టి మహేష్ ముదిరాజ్ , సాయి రామకృష్ణ ముదిరాజ్ గారు, ఆకుల వెంకటేష్ ముదిరాజ్ , చెక్కల మోహన్ రాజ్ ముదిరాజ్ , స్వామి ముదిరాజ్ , పల్లె అజయ్ కుమార్ ముదిరాజ్ , భీంరాజ్ ముదిరాజ్ బలపరిచారు.

## ఈ గవర్నెన్స్ అవార్డుకు ఎంపికైన యాదగిరిగుట్ట



దశ యాదగిరిగుట్ట: భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రదానం చేసే జాతీయ ఈగవర్నెన్స్ అవార్డుల లో ఈ సంవత్సరం ఆధ్యాత్మికత, పర్యాటకం (టెంపుల్) కేటగిరీలో తెలంగాణ నుండి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట ఎంపిక అయ్యింది. నేపథ్యంలో ఈ గవర్నెన్స్ ఢిల్లీ అధికారుల బృందం గత రెండు రోజులుగా దేవస్థానం లో జరిగే కార్యకలాపాలను క్షుణంగా పరిశీలిస్తున్నారు. దేవస్థానం లో అమలుపరచబడుచున్న ఈ ఆఫీస్, భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు, చేయబడిన ఆన్లైన్ సేవలను ఈ హుండీ,కంప్యూటరైజేషన్ సేవలు, కియాస్క్ మిషన్ ద్వారా సేవలు వాటి నిర్వహణ తీరును, భవిష్యత్తులో పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ చేయుటకు అవకాశము కలిగియున్న ఉన్న తదితర అంశములను పరిపాలన నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించి నివేదికను రూపొందించి ఉన్నారు. ఈ నివేదిక ఆధారముగా యాదగిరిగుట్ట దేవస్థానం ఈ అవార్డుకు ఎంపిక అయ్యింది. ఈ సందర్భంగా పరిశీలనకు హాజరైన వారిలో భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ అధికారులు రాకేష్, రాజేష్ తదితరులు ఉన్నారు. దేవస్థానం నందు అమలుపరచబడుతున్న సేవల పట్ల అధికారులు సంతృప్తిని వ్యక్తపరిచి నివేదికను రూపొందించినట్లుగా పేర్కొన్నారు.

## చేనేత రుణమాఫీ, నేతన్న భద్రత పథకం చెక్కుల పంపిణీ



దశ, యాదాద్రి భువనగిరి జిల్లా: భువనగిరి పట్టణంలో చేనేత రుణమాఫీ, నేతన్న భద్రత పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం , భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ చేనేత కార్మికుల కోసం ఈ ప్రభుత్వం ₹19 కోట్లు రుణమాఫీ చేసిందని, కొత్తగా నేతన్న భద్రతా పథకం తీసుకొచ్చిందని, గత BRS ప్రభుత్వ పది సంవత్సరాల కాలంలో చేనేత కార్మికుల సమస్యలను పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం చేనేత కార్మికులకు అండగా నిలుస్తుందని, వారి సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కుంట్లూరులో హైడ్రా కూల్చివేతలు







- అంజనాద్రి నగర్ లో రోడ్డు ఆక్రమణ రేకులు నేలమట్టం
- హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు బాధితుల కృతజ్ఞతలు

దశ, పెద్ద అంబర్పేట్ : నగర శివారులోని మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) నాగోల్ సర్కిల్ .. పెద్ద అంబర్ పేట్- 52 డివిజన్, కుంట్లూరు .. అంజనాద్రి నగర్ లో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. సర్వే నంబర్ 204, 208 లలో ప్లాట్లు కొనుగోలు చేసిన బాధితులు తమ ప్లాట్లను, సంబంధిత రోడ్లను 'గురు కృష్ణ డెవలప్ మెంట్ ' వారు కబ్జా చేస్తున్నారని అంజనాద్రి నగర్ ప్లాట్ల ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు ఇటీవల హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 1న హైడ్రా ఏసీపీ , సీఐ, సిబ్బంది కబ్జాకు గురైన రోడ్డును, ప్లాట్లను పరిశీలించారు. రెండు వర్గాల వారి వాదనలు విన్న హైడ్రా అధికారులు స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్లు తీసుకొని హైడ్రా ఆఫీస్ కి రావాలని వారికి సూచించి వెళ్లారు. గురువారం ఫిర్యాదు దారులు తమ ప్లాట్లకు సంబంధించిన పేపర్లతో హైడ్రా ఆఫీస్‌కు వెళ్లి కమిషనర్ రంగనాథ్‌ను కలిశారు. బాధితుల సమస్యను క్షుణ్ణంగా పరిశీలించిన కమిషనర్ సంబంధిత రెవెన్యూ, హెచ్ఎండీఏ అధికారులను హైడ్రా ఆఫీస్‌కు పిలిపించారు. ప్లాట్లకు వెళ్లే రోడ్డును ఆక్రమించినట్లు గుర్తించి వెంటనే తొలగించాలని హైడ్రా అధికారులను ఆదేశించడంతో సీఐ సైదులు శుక్రవారం సిబ్బందితో వచ్చి రోడ్డు ఆక్రమణలను తొలగించారు. ఈ సందర్భంగా అంజనాద్రి నగర్ ప్లాట్ల ఓనర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.. ఆక్రమణ జరిగినట్లు గుర్తించి వెంటనే చర్యలు తీసుకున్న రంగనాథ్ కు కృతజ్ఞతలు తెలిపారు. తమ ప్లాట్లు తమకు దక్కుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ప్లాట్ ఓనర్స్ చెరుకూరి గోపినాథ్, నల్ల రాజశేఖర్ రెడ్డి, కోమటిరెడ్డి అమరేందర్ రెడ్డి, ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదీవాసీ సాంస్కృతి వారసత్వంగా భావించాలి

- గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి
- బవిష్యత్ తరాలు సాంస్కృతి, సాంప్రదాయాలు పాటించాలి: రాష్ట్ర మంత్రి సీతక్క



దశ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : భద్రాచలం గిరిజన భవనంలో శుక్రవారం ఆదివాసి సాంస్కృతిక ఆత్మీయ సమ్మేళనం మరియు కోయ ఇలవేల్పు చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయితీరాజ్ మంత్రి సీతక్క పాల్గొని కోయ ఇలవేల్పు చరిత్రను ప్రతిబింబించే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదివాసి సంస్కృతి, సంప్రదాయాలు మన సమాజానికి అమూల్యమైన వారసత్వమని పేర్కొన్నారు. వాటిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని ఆయన పిలుపునిచ్చారు. గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, వారి సంక్షేమం కోసం పలు పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మాజీ శాసనసభ సభ్యులు చందా లింగయ్య దొర పాల్గొని ఆదివాసి సంస్కృతి పరిరక్షణపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ సునీత్, సబ్ కలెక్టర్, ఐటిడిఏ పీఓ, ఐపీఎస్ అధికారులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ఆదివాసి సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



పెద్ద అంబర్ పేట తాజా మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ పసుల రాజేందర్ జన్మదిన వేడుకలను శుక్రవారం కార్యకర్తలు నాయకులు సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు శాలువాతో సన్మానించి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు -( దశ, పెద్ద అంబర్పేట )

## ఆర్కే నగర్ లో ఇంటింటికి సిపిఐ కార్యక్రమం



దశ, పెద్ద అంబర్ పేట : త్యాగాల పార్టీ కి చేయూతనివ్వాలని ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆర్కే నగర్ శాఖలో సామూహిక విరాళాల సేకరణ చేపట్టారు. శ్రామికులు అధికంగా ఉన్న ఆర్కే నగర్ లో ప్రజల నుండి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి,రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్,అబ్దుల్లాపూర్ మెట్ మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్,ఆర్కే నగర్ శాఖ కార్యదర్శి భైరగోని రాజు గౌడ్,సహాయ కార్యదర్శి పేరాల గోపి,సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు కారంపొడి నర్సింహా, ఉప్పలయ్య, మల్లేష్, శోభన్, నర్సింహా, జమీల, శ్రీలత, మల్లీశ్వరి, గంగ, శైలజ, పద్మ, వెంకటమ్మ, ఎల్లేష్, నర్సింగ్ రావు, భవాని, దుర్గ, లక్ష్మి, చాంద్ బి, శ్రీలత, అశోక్, రేణుక, అనూష, సంధ్య, రాములమ్మ, మల్లేష్, నరేష్, రేణుక, శారదా, నర్సమ్మ, కృష్ణ, భవాని, పుష్ప, అంజమ్మ, లింగమ్మ,ప్రభాకర్,చంద్రమౌళి, మంజుల మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో అభివృద్ధికి పెద్దపీట





- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- పెద్ద అంబర్ పేట్ 52 డివిజన్ లో రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు.

దశ, పెద్ద అంబర్పేట్ : కాంగ్రెస్ ప్రజాపాలనలో అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. మల్కాజి గిరి మున్సిపల్ కార్పొరేషన్, ఎల్బీనగర్ జోనల్, నాగోల్ సర్కిల్ పెద్ద అంబర్ పేట్ 52 డివిజన్ లో ఆర్ అండ్ బీ రూ. 13 కోట్ల నిధులతో రోడ్ల నిర్మాణాల పనుల కోసం శంకుస్థాపన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రోడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి లు హాజరయ్యారు. పెద్ద అంబర్ పేట్ లోని అవసల వారి కుంట నుంచి చెక్ పోస్ట్ వరకు, అంబేద్కర్ యువజన నుంచి మునగనూరు మల్లన్న దేవాలయం వరకు అలాగే పెద్ద అంబర్ పేట్ నుంచి బలిజగూడ వెళ్లే రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజాపాలన, సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో తెలంగాణలో అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నామని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడ్డాయన్నారు. బీ ఆర్ఎస్ నాయకులు దోచుకునుడు దాచుకునుడు తప్పితే గత 10 ఏళ్లలో పెద్ద అంబర్ పేట్ అభివృద్ధి చేయలేదని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో పెద్ద అంబర్ పేట్ అభివృద్ధి కోసం రూ. 100 కోట్ల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి ,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు పసుల రాజేందర్, సిద్ధంకి కృష్ణారెడ్డి, నాయకులు కంచర్ల సత్యనారాయణ రెడ్డి,పండుగల రాజు, వడ్డేపల్లి విజేందర్ రెడ్డి, దేవిడి వేణుగోపాల్ రెడ్డి, చామ విజయ శేఖర్ రెడ్డి, , చెరుకూరి జగన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను వసూళ్లు మరియు ట్రేడ్ లైసెన్సులపై ప్రత్యేక దృష్టి

- నగర అభివృద్ధికి ఆదాయ వనరులను బలోపేతం చేయడం అత్యంత అవసరం:
- నల్గొండ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర



దశ, నల్గొండ : నల్గొండ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆస్తి పన్ను వసూళ్లు మరియు ట్రేడ్ లైసెన్సులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ కమిషనర్ శరత్ చంద్ర ప్రజలకు కీలక సూచనలు జారీ చేశారు. నగర అభివృద్ధికి అవసరమైన ఆదాయ వనరులను బలోపేతం చేయడం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ నగరంలోని వ్యాపారులు మరియు ఆస్తి యజమానులను ఉద్దేశించి మాట్లాడుతూ, తమ బాధ్యతలను సమయానికి నిర్వర్తించాలని కోరారు. ట్రేడ్ లైసెన్సుల విషయమై, నగరంలోని అన్ని వ్యాపార సంస్థలు మరియు వ్యాపారులు తమ ట్రేడ్ లైసెన్సుల పెండింగ్ బకాయిలను తక్షణమే చెల్లించి, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి లైసెన్సులను తప్పనిసరిగా రీన్యువల్ చేసుకోవాలని స్పష్టంగా ఆదేశించారు. ట్రేడ్ లైసెన్సులు లేకుండా వ్యాపారం నిర్వహించడం చట్ట విరుద్ధమని, అటువంటి వ్యాపారాలపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## భూ సేకరణ పనులు వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



దశ, సూర్యాపేట ప్రతినిధి : భూ సేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు కావలసిన భూసేకరణ నిమిత్తం ఏర్పాటుచేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇరిగేషన్, రైల్వే, ఇండస్ట్రియల్ పార్క్ మొదలగు అభివృద్ధి పనులకు కావలసిన భూమి నిమిత్తం భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, ఆర్డీవోలు వేణుమాధవ్, శ్రీనివాసులు, సూర్యనారాయణ, ఇ ఇ, డి ఇ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతుంది

❖ పేదల మొహంలో చిరునవ్వు చూడటమే మా ప్రజా ప్రభుత్వ ధ్యేయం
❖ ఇచ్చిన మాట నెరవేర్చే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం
❖ ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవంలో ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి





**దశ, సూర్యాపేట ప్రతినిధి :** ఇండ్లు లేని ప్రతి నిరుపేదకు పక్కా ఇండ్లు కట్టించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతీ ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఛివ్వేంల మండలంలోని గుంపుల గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు ధారావత్ వీరన్న నాయక్ తో కలిసి లబ్ధిదారులు షేక్ పర్వీన్ బేగం అబ్దుల్ హమీద్( బషీర్) ల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టిస్తామని చెప్పి పదేళ్లు ఊరించిన గత ప్రభుత్వం ఒక్కరికైనా పక్కా ఇల్లు ఇవ్వలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని గుర్తుచేశారు. ప్రతీ ఏడాది నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్ల చొప్పున మంజూరు చేసి ప్రతి పేదోడికి పక్కా ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతోంది. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం. పేదల ముఖంలో చిరునవ్వు చూడటమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాసం లింగారెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిట్ట రాజశేఖర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆవుల నాగయ్య, కిన్నెరా శ్రీను, పిట్ట సైదిరెడ్డి, తందర్పల్లి వీరయ్య, మండల కాంగ్రెస్ నాయకులు దుబ్బాక ప్రభాకర్ రెడ్డి, గుంజాలరు సర్పంచ్ బొల్లికొండ సైదులు, తిరుమలగిరి (జి ) సర్పంచ్ నాగయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్ అలి, మాజీ జెడ్పిటిసి చింతమళ్ల రమేష్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పనులను పరిశీలించిన తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి.

**దశ, హయత్ నగర్:** డివిజన్ పరిధిలోని బంజారా కాలనీ లో ఉన్నటువంటి హిందూ స్మశాన వాటికలో సుమారు 6 కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులను తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్మశాన వాటికలో జరుగుతున్న పనుల పురోగతి, నాణ్యతపై సమగ్రంగా పరిశీలించి, పనులు మరింత వేగవంతంగా మరియు నాణ్యంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండే విధంగా అభివృద్ధి పనులు చేపట్టాలని పేర్కొన్నారు. స్మశాన వాటికలో అంతర్గత రహదారులు, విద్యుత్ దీపాలు, తాగునీటి సదుపాయం, శుభ్రత నిర్వహణ, పారిశుద్ధ్య వసతులు మరియు ఇతర అవసరమైన సౌకర్యాలను మెరుగుపరచడం పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజలు ఇబ్బందులు లేకుండా వినియోగించుకునే విధంగా సమగ్ర అభివృద్ధి జరగాలని అన్నారు. అలాగే స్థానిక ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటూ, వారి అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. అభివృద్ధి పనులు సమయానికి పూర్తి అయ్యేలా సంబంధిత వారంతా కృషి చేయాలని సూచించారు.

## ట్రాఫిక్ విధులను నిర్వర్తించే అధికారులు, సిబ్బంది వేసవికాలంలో తగిన జాగ్రత్తలు పాటించాలి




❖ ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి చలువ అద్దాలు, సమ్మర్ కిట్లను అందజేసిన జిల్లా కె.నరసింహ ఐపిఎస్


**దశ, సూర్యాపేట ప్రతినిధి :** ఎండాకాలంలో ట్రాఫిక్ విధులను నిర్వర్తించే ట్రాఫిక్ సిబ్బంది ఎండ వేడిమి నుండి సరైన జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పి నరసింహ సూచించారు. సూర్యాపేట, కోదాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి ఎస్పీ కళ్ళజోడు పంపిణీ చేశారు. సిబ్బంది ప్రతి ఒక్కరి పనితీరు గురించి ఎస్పీ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా రోడ్లపై విధులు నిర్వర్తించేటప్పుడు తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకునే విధంగా ఈ కిట్లను అందజేయడం జరిగిందని ఎస్పీ తెలియజేశారు. విధుల పరంగానైనా, వ్యక్తిగతంగానైనా ఎలాంటి సమస్యలు తలెత్తినా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎండ వేడిమి నుండి ఎప్పటికప్పుడు తమను తాము సంరక్షించుకోవాలంటే ఎక్కువగా నీళ్లు త్రాగాలని సూచించారు. ట్రాఫిక్ రూల్స్ పై నిత్యం ప్రజలకు అవగాహన కల్పిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకై భాద్యతగా విధులు నిర్వరించాలని సూచించారు. కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమం నందు డి.ఎస్.పి నరసింహ చారి, ఇన్స్పెక్టర్లు వెంకటయ్య, శివశంకర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐలు సాయిరాం, అంజిరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## దళిత క్రైస్తవులకు ఎస్సి హోదా తీర్పు రాజ్యాంగ విరుద్ధం దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాము



❖ సామాజిక వేత్త, ఉద్యమ నేత డా. మంద కృష్ణ మాదిగ ను విమర్శిస్తే సహించేది లేదు.
❖ తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకుడు బిషప్ దుర్గం ప్రభాకర్

**దశ, సూర్యాపేట ప్రతినిధి :** సామాజిక వేత్త, ఉద్యమ నేత డా. మంద కృష్ణ మాదిగ ను విమర్శిస్తే సహించేది లేదని తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకుడు బిషప్ దుర్గం ప్రభాకర్ హెచ్చరించారు. శుక్రవారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో దళిత క్రైస్తవులకు ఎస్సి హోదా తీర్పు రాజ్యాంగ విరుద్ధం దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామనీ, సామాజిక వేత్త, ఉద్యమ నేత మందకృష్ణ మాదిగను విమర్శిస్తే ఎవ్వరినైనా సహించేది లేదనీ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మత, భాషా మైనారిటీలలోని సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల కోసం రిజర్వేషన్లతో సహా సంక్షేమ చర్యలను సిఫార్సు చేయడానికి భారత ప్రభుత్వం రంగనాథ్ మిశ్రా జాతీయ కమిషన్ (2004)ను ఏర్పాటు చేసిందనీ . మాజీ సీజేఐ రంగనాథ్ మిశ్రా అధ్యక్షతన, ఇది 2007లో తన నివేదికను సమర్పించిందనీ ప్రభుత్వ ఉద్యోగాలలో మరియు ఉన్నత విద్యాసంస్థలలో ముస్లింలకు 10 శాతం, ఇతర మైనారిటీలకు 5 శాతం కోటాను ప్రతిపాదించారునీ మతం మారిన వారికి ఎస్సీ హోదా ఇస్లాం లేదా క్రైస్తవ మతంలోకి మారిన దళితులను షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) కోటా కింద రిజర్వేషన్ ప్రయోజనాలను హోదాను మతపరంగా తటస్థంగా మార్చాలని సిఫార్సు చేయబడిందనీ తెలిపారు. దళిత క్రైస్తవులకు అన్యాయం చేస్తున్నారని భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 సమానత్వ హక్కుకు హామీ ఇస్తుంది, భారతదేశంలో చట్టం ముందు సమానత్వాన్ని లేదా చట్టాల సమాన రక్షణను ఏ వ్యక్తికీ రాజ్యం నిరాకరించకూడదని ఇది నిర్ధారిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ నాయకులు పాస్టర్ రాజు ఉటుకూరి, పంది మార్క్, ఏర్పుల క్రిస్టోఫర్, పాస్టర్ కొండేటి లాజర్, పాస్టర్ ప్రేమ్ సాగర్, కత్తుల సుధాకర్, రెవ. సి. హెచ్. కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## అన్నారంలో ప్రీ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేయాలని సర్పంచ్ వినతి

❖ అన్నారం సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి

**దశ,తుంగతుర్తి:** మండల పరిధిలోని అన్నారం గ్రామంలో ప్రీ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం హైదరాబాద్ లోని డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ సంచాలకులు డాక్టర్ నవీన్ నికోలాస్ ను సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలో దాదాపు 4వేల మంది జనాభా ఉన్నారని, రెండు ప్రాథమిక పాఠశాలలు, ఒక జడ్పీహెచ్ఎస్ పాఠశాల, 5 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయని, గ్రామంలో ప్రీ ప్రైమరీ విద్య లేకపోవడం వలన దాదాపు 70 మంది విద్యార్థులు 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న తుంగతుర్తి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. మా గ్రామంలో ప్రీ ప్రైమరీ విద్యను స్థాపించినట్లయితే ప్రాథమిక విద్య బలోపేతమై నాణ్యమైన విద్య పొందడానికి కృషి చేస్తామన్నారు. గ్రామ ప్రజలకు ఫీజుల భారం లేకుండా ఉచిత ప్రాథమిక విద్యను వారి పిల్లలకు అందించాలని కోరారు.

## ట్రాఫిక్ రద్దీ పెరుగుతున్న దృశ్యా వ్యాపారస్తులు రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించకూడదు

❖ సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య



**దశ, సూర్యాపేట ప్రతినిధి :** జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ రెగ్యులేషన్, ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి ఆపరేషన్ రోప్ కార్యక్రమంలో భాగంగా నియంత్రణ చర్యలు చేపట్టడం జరిగిందని పట్టణ సీఐ వెంకటయ్య వెల్లడించారు. రోడ్ల ఆక్రమణలు తొలగించడం వాహనదారులకు పాదాచార్యులకు సౌకర్యం కల్పించడం ఈ ఆపరేషన్ లోపు యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. దీనిలో భాగంగా ఈరోజు సూర్యాపేట టౌన్ కొత్త బస్టాండ్ ప్రాంగణంలో వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు రోడ్లపైకి వచ్చి వ్యాపారాలు నిర్వహిస్తూ సామాన్య ప్రజలకు వాహనదారులకు ఇబ్బందులు కలిగించకూడదని కోరారు. రోడ్ల ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించడం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయని రోడ్లు ఇరుకుగా తయారవుతున్నాయని అసౌకర్యాలకు గురవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం ట్రాఫిక్ పోలీసులు ఉన్నారు

## ఐపీఎల్ సీజన్‌లో బెట్టింగ్‌కు పాల్పడితే కేసులు తప్పవు

❖ ఎస్ఐ సురేష్ హెచ్చరిక




**దశ, పినపాక :** ఐపీఎల్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో బెట్టింగ్ కార్యకలాపాలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తామని బయ్యారం ఎస్ఐ సురేష్ హెచ్చరించారు. శుక్రవారం పినపాక మండలం ఈ బయ్యారం రక్షకభట కార్యాలయం వద్ద ఆయన మాట్లాడారు. ఐపీఎల్ మ్యాచ్‌ల సందర్భంగా కొందరు వ్యక్తులు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మార్గాల్లో అక్రమ బెట్టింగ్ నిర్వహించే అవకాశాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.బెట్టింగ్‌లో పాల్గొనడం చట్టవిరుద్ధమని, ఇలాంటి కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా యువత తాత్కాలిక లాభాల కోసం ఇలాంటి చట్టవ్యతిరేక పనుల్లో పాల్గొనకూడదని సూచించారు.తమ పరిసరాల్లో ఎవరైనా బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల సహకారంతోనే ఇటువంటి అక్రమ కార్యకలాపాలను అరికట్టగలమని ఎస్ఐ సురేష్ తెలిపారు.ఐపీఎల్ సీజన్ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

## ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి



**దశ, సూర్యాపేట ప్రతినిధి :** ఛివ్వేంల మండలంలోని ఉండ్రుగొండ గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమమే మా నినాదం అని అన్నదాత అభ్యున్నతే మా విధానం అని, చెమట చిందించే కర్షకుడికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా భరోసానిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఛివ్వేంల మండల పార్టీ అధ్యక్షుడు దారావత్ వీరన్న నాయక్, గ్రామ సర్పంచ్ గుడిసె రామకృష్ణ, ఉప సర్పంచ్ పల్లేటి వీరమ్మ, గ్రామశాఖ అధ్యక్షుడు మెడబోయిన నాగరాజు, వార్డు సభ్యులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్ అలి, మాజీ జెడ్పిటిసి చింతమళ్ల రమేష్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, ఎపియం, వెలుగు సీసీ, సంఘబంధం మహిళలు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆండాళ్ అమ్మ వారి ఊంజల్ సేవ



**దశ ,యాదగిరిగుట్ట :** శ్రీ స్వామి వారి ఆలయంలో శుక్రవారం ఆండాళ్ అమ్మవారికి ఊంజలి సేవోత్సవం పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు పూజలు చేశారు. సాయంత్రం వేళ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించారు. అమ్మవారికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు.అమ్మవారిని ప్రధాన ఆలయ అద్దాల మండపంలో అధిష్టింపజేసి ఊంజల్ సేవోత్సవం నిర్వహించారు.